70 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ముండ్లమూరు: మండల కేంద్రమైన ముండ్లమూరులోని పోలేరమ్మ దేవాలయ ఆవరణలో అద్దంకి శ్రీ లక్ష్మీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ బి అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వ్యాధులు సంభవించినప్పుడు డాక్టర్లను సంప్రదించి వైద్య సేవలు పొంది ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వైద్యం చేయించుకోకపోతే శరీరంలోని వివిధ భాగాలపై వ్యాధులు చేరి ఆరోగ్యాన్ని దెబ్బతీ స్తాయన్నారు. ఈ శిబిరంలో 70 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎస్కే ఆఫ్రిద్, భాను ప్రకాష్, ఉలవ రాజ్యలక్ష్మి, ఎలేట్ రాజా, తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

కాంపీటేటీవ్ పరీక్షలపై విద్యార్థులకు అవగాహన పరీక్షలు

విశాలాంధ్ర-టంగుటూరు : ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కాంపిటేటివ్ పరీక్షలపై హై స్కూల్ విద్యార్థులకు అవగాహన పరీక్షలు నిర్వహించారు. మండలంలోని ఆళ్లకూరపాడు గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఈ పరీక్షలలో 60 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో జనరల్ ఇంగ్లీష్, జనరల్ స్టడీస్, అర్థమెటిక్, విద్యార్థులకు అవగాహన కలిగించే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులకు ప్రాథమిక దశనుండే ఈ పరీక్షలు నిర్వహించడం వలన మంచి అవగాహన కలిగి భవిష్యత్తులో ఏ పోటీ పరీక్షల నైనా సునాయా సంగికి వారి భవిష్యత్తుకు వారే బాటలు వేసుకుంటారు అన్నారు. ఈ సందర్భంగా పోటీలలో గెలుపొందిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

– టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ప్రజలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని, సుఖసంతోషాలు ఈ కొత్త సంవత్సరం తేవాలని ఆకాంక్షించారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : మాజీ మంత్రి శిద్దా

విశాలాంధ్ర-ఒంగోలు : జిల్లా ప్రజలకు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, ఆయన తనయుడు, టీటీడి పాలక మండలి డైరెక్టర్ శిద్దా సుధీర్ బాబు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రజలు నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతో ఉండాలని, సిరి, సంపదలు కలిగి ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.

వెంకన్న సన్నిధిలో ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి తిరుమలలోని శ్రీ వేంటేశ్వరస్వామిని ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేస్తూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

టీడీపీలోకి పది రజక కుటుంబాలు.

విశాలాంధ్ర-వెలిగండ్ల: మండల కేంద్రమైన వెలి గండ్లలో 10 రజిక కుటుం బాలు ఆదివారం కనిగిరి నియోజకవర్గం టీడీపీ ఇన్ ఛార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో అమరావతి గ్రౌండ్ నందు టిడిపి కార్యాల యంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు వీరు వైయస్సార్ పార్టీ అభిమానులు కాగా నాయకులు చేస్తున్న నిరంకుశ వైఖరి నచ్చక తెలుగుదేశం పార్టీలో చేరుతున్నా మని వారు తెలిపారు. పార్టీలో చేరిన వారిలో రాయల నరసింహులు, కాశి, మాల కొండయ్య, బొప్పరాజు పుల్ల య్య, చిన్న పుల్లయ్య వీరితో పాటు మరికొన్ని కుటుం బాలు పార్టీలో చేరుతాయని మండల జిల్లా ఎస్సీ సెల్ అధి కార ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, మండల నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, తెలిపారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

– టీడీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ లిడాక్టర్ నూక సాని బాలాజీలి గారు ప్రకాశం జిల్లా ప్రజలకు, తెలుగుదేశం పారీ ్టకుటుంబ సభ్యులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు, మీడియా మిత్రులు అందరికి పత్రికా ప్రకటన ద్వారా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో, ఉండాలని ఆకాంక్షించారు. జనవరి1 నూతన సంవత్సరం-2024 ప్రకాశం జిల్లా తెదేపా అధ్యక్షుడు డాక్టర్ నూకసాని బాలాజీ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులకు, కార్యకర్త లకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని తెలిపారు.

టీడీపీ నుంచి 10 కుటుంబాలు వైకాపాలో చేరిక

విశాలాంధ్ర కొనకనమిట్ల : మండలంలోని గొట్ల గట్టు పంచాయితీలో గల నాయుడుపేట ఎస్సీ కాలనీలో టిడిపికి చెందిన పది కుటుంబాలు వారు కంభం మాజీ ఎమ్మెల్యే కుడుముల శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఆదివారం వైకాపాలో చేరారు పులుకూరిరామయ్య కోలా సాంసంగ్ కోలా రత్తయ్య పులుకూరి థామస్ పిల్లనగ్రోవి జేమ్స్ కాకి రాఘవులు తాళ్లూరు ఇసాక్ దంతల డేవిడ్ కొదమల దేవయ్య లకు వైకాపా కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఉడుముల శ్రీనివాసరెడ్డి ఆహ్వానించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ జగనన్న చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి పార్టీపై పలువురాసక్తి చూపుతున్నారన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎం మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు ఏడుకొండలు మాజీ ఎంపీటీసీ సభ్యుడు జీ శ్రీనివాసులు ఉపసర్పంచ్ గాడి కోనేటి రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షుడు కాలనీవాసులు పాల్గొన్నారు.

సెబ్ సీఐ దురుసు ప్రవర్తన

పోలీస్‌స్టేషన్ ఎదుట బంధువుల ఆందోళన

విశాలాంధ్ర-కనిగిరి: కనిగిరి సబ్ సీఐ అబ్దుల్ జలీల్ దురుసుగా ప్రవర్తించాడని.. అయ్యప్ప దీక్షలో ఉన్న శ్రీకాంత్‌ని పోలీస్ స్టేషన్లో కొట్టడంతో ఆదివారం బంధువులు ఆందోళన చేశారు. వివరాల్లోకెళ్తే పామూరులో ప్రభుత్వ మద్యం దుకాణంలో సూపర్వైజర్ గా పని చేస్తున్న శ్రీకాంత్ ఆదివారం ఉదయం కూల్ డ్రింక్ షాప్‌లో ఉండగా నాలుగు మద్యం బాటిల్లు కలిగి ఉన్నాడనే కారణం తో కనిగిరి సెబ్ సీఐ అబ్దుల్ జలీల్ అయ్యప్ప దీక్షలో ఉన్న శ్రీకాంత్ ను కనిగిరి పోలీస్ స్టేషన్లో తీవ్రంగా కొట్టాడని కుటుంబ సభ్యులు, బంధువులు ఆరోపిస్తూ ఎస్ఈబీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అయ్యప్ప మాలలో ఉన్న వ్యక్తిని ఎలా కొడతారని ఎస్ఈబీ సీఐ అబ్దుల్ జలీల్, సిబ్బందితో తీవ్రవాగి వాదానికి దిగారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. వెంటనే అరెస్టు చేసిన శ్రీకాంత్‌ను కనిగిరి పోలీస్ స్టేషన్లో అప్పగించాలని నినాదాలు చేయడం... అక్కడికి మీడియా సిబ్బంది కూడా రావడంతో చేసేదేమీ గాక ఎస్ఈబీ సీఐ అబ్దుల్ జలీల్ తన వాహనంలో శ్రీకాంత్‌ను కనిగిరి పోలీసు లకు పోలీస్‌కు తరలించారు. అక్కడ కూడా ఎస్ఈబీ అధికారుల తీరుకు నిరసనగా శ్రీకా ంత్ బంధువులు ఆందోళన చేయడంతో విష యం తెలుసుకున్న కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధితుడు శ్రీకాంత్ మాట్లాడుతూ తాను ఏ తప్పు చేయలేదని, నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తన మామ పామూరులో ఉన్న తన నివాసానికి వచ్చారని, నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకో వాలని ఉద్దేశంతో తన తండ్రి నాలుగు మద్యం బాటిళ్ల ను ఇంటికి తెచ్చారని, ఇంతలో ఎస్ఈబీ అధికారులు దాడి చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని తనను కనిగిరి ఎస్ఈబీ స్టేషన్ కు తరలించి, తీవ్రంగా దుర్భాషలా డుతూ విచక్షణారహితంగా కొట్టారని ఎమ్మెల్యేకు వివరించాడు. ఎమ్మెల్యే మధుసూదన్ యాదవ్ ఎస్ఈబీ సీఐ అబ్దుల్ జలీల్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో పెద చెర్లోపల్లి, చంద్రశేఖర పురం తదితర ప్రాంతాల్లో అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులు పెట్టినట్లు తన దృష్టికి వచ్చిందని, తీరు మార్చుకోవాలని చెప్పినప్పటికీ మారలేదని సీఐపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే తీవ్ర పరిణామాలు తప్ప వని హెచ్చరించారు. మాలలో ఉన్న వ్యక్తిని కొట్టడం ఏమిటని ప్రశ్నించారు. కనిగిరి పోలీస్ స్టేషన్లో సెబ్ సీఐ బాధితులు ఫిర్యాదు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకోగా కనిగిరి డీఎస్పీ రామరాజు దృష్టికి తీసుకుని వెళ్ళినట్లు తెలిసిన సమాచారం.

నూతన వసతి గదులు ప్రారంభించిన ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థానములో ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఆలయ కార్యనిర్వహణాధికారి జి.రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారము ఉదయము దాతలు చేత నిర్మించిన 84 లక్షలుతో 12 రూములులను కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మసూద్ యాదవ్ నూతన యాత్రిక వసతి గదుల ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి ముందుగా మేళతాళాలతో, వేదమంత్రోచనాల నడుమ పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి దాతలచే నిర్మించిన నూతన యాత్రిక వసతి గదుల శిలాఫలకం ఓపెనింగ్ చేసారు. అదేవిధముగా శ్రీ నారాయణ స్వామి వారి దేవస్థాన క్యాలెండరు కూడా ఆవిష్కరిచారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు దుగ్గిరెడ్డి జయరెడ్డి, మంచికంటి సూదనరావు, జిలకర అంజనీదేవి నారాయణమూర్తి, ఆలా కొండమ్మ లక్ష్మయ్య, ఏలికా నాగమణి నాగేశ్వరరావు, శ్రీ కొలా చిన్న కొండయ్య మరియు సి.యస్.పురం మండలం జడ్.పి.టి.సి మేకల శ్రీనివాసులు, కోవిలంపాడు యం.పి.టి.సి. గోను సరస్వతి వెంకటేశ్వరరెడ్డి, కోవిలంపాడు సర్పంచ్ ఖాదరుబీ బుజ్జి, నల్లమడుగుల ఉపసర్పంచ్ ముడుమాల నారాయణరెడ్డి మరియు కొమ్మినేని వెంకటరావు రూముల దాతలు, తదితరులు పాల్గొనారు.

ఈనెల 2న క్రైస్తవ, గిరిజన, బీసీ, ముస్లీం మైనార్టీలతో సమాలోచన

– జయప్రదం చేయాలని రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రకాశం జిల్లా క్రైస్తవ దళిత గిరిజన బీసీ ముస్లిం మైనారిటీ సమాలోచన సమావేశానికి ప్రకాశం జిల్లా వివిధ సంఘ నేతలకు ఆహ్వానం సమావేశం రేపు మధ్యాహ్నం 3 గంటలకు అంబేద్కర్ భవనంలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన క్రైస్తవ దళిత గిరిజన బీసీ మైనారిటీ సమాలోచన రాష్ట్ర వ్యాప్త సమావేశాలు రేపు అనగా 2.1.2024 మధ్యాహ్నం మూడు గంటలకు స్థానిక అంబేద్కర్ భవనంలో ఒంగోలులో ప్రారంభమ వుతుంది అని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీపతి సతీష్ తెలియజేశారు. దీని ముఖ్య ఉద్దేశం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రైస్తవ ముస్లిం బిసి మైనారిటీ దళిత గిరిజన వర్గాలను నిరాధారణకు గురవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం ఈ సమావేశాలకు ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో దళితులకు 27 పథకాలు రద్దుచేసి ఎస్సీ సబ్ ప్లాన్ తుంగలో తొక్కి దళితులను తీవ్రంగా మోసం చేశారని బీసీ వర్గాలకు అన్యాయం జరిగిందని ముస్లిమ్స్ కూడా ఏ మేలు జరగలేదని రాష్ట్ర హక్కులు కూడా సాధించలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని కావున ప్రకాశం జిల్లాలో ఉండే ప్రజా సంఘాలు దళిత సంఘాలు విద్యార్థి సంఘాలు మైనారిటీ బీసీ సంఘాలతో కాంగ్రెస్ అగ్ర నాయకులు సమావేశం అవుతారని రెండవ తేదీ ఒంగోలు నుండి ఈనెల 11వ తేదీ శ్రీకాకుళం వరకు సమావేశాలు నిర్విరామంగా జరుగుతాయని. ఈ సమావేశానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు జెడి శీలం,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ కొప్పులరాజు, మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ చింతామోహన్, మాజీ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ సాకే శైలజనాథ్, ఏఐసిసి కార్యదర్శి డాక్టర్ సిరివెళ్ల ప్రసాద్,మాజీ శాసన సభ్యురాలు పి కమలమ్మ,మాజీ శాసనసభ్యులు కె సుధాకర్,ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం,పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్,పీసీసీ కోఆర్డినేషన్ సభ్యులు సూర్య నాయక్, కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శ్రీమతి లామ్ తాంతియా కుమారి, రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ సాకేశంకర్,రాష్ట్ర కాంగ్రెస్ ఎస్టి సెల్ చైర్మన్ శ్రీమతి పాచిపెంట శాంతి కుమారి పాల్గొంటారని తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులకి డీబీఆర్సీ సహాయం

బాధితులకి నిత్యవసర వస్తువులు అందజేస్తున్న స్వచ్ఛంద సంస్థ

విశాలాంధ్ర ముండ్లమూరు: అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన రాయపూడి రామాంజనేయుల కుటుంబానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ప్రకాశం జిల్లా ఆధ్వర్యంలో సహాయం అందజేశారు. ఈ సందర్భంగా భీమవరం గ్రామం మాజీ సర్పంచ్ గుర్రాల దేవమ్మ మాట్లాడుతూ ఇంటిలోని సర్వం వస్తువులు పోగొట్టుకొని నిరాశ్రయుడైన కుటుంబాన్ని ఆదుకోవాల్సిన రెవిన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణం అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ రీజనల్ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన విపత్తు కారణంగా కట్టు బట్టలతో మిగిలిపోయిన ఆ కుటుంబ సమాచారాన్ని జిల్లాస్థాయి అధికారులకు తెలియజేస్తానని అన్నారు. అనంతరం బాధితుడికి నిత్యవసరస వస్తువులు, కార్పొలిన్ పట్టా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీబీఆర్సీ ఏరియా కోఆర్డినేటర్ గోపనబోయిన వెంకటరావు, బొమ్మినేని అనంతయ్య, పగిడిపల్లి పాపారావు, నవీన్ కుమార్, డి అలివేలమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు తిరుపాల రెడ్డిని సన్మానం



విశాలాంధ్ర-కొమరోలు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ ప్రధాన సలహాదారులు తిరుపాల రెడ్డిని ఆదివారం నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు కామూరి రమణారెడ్డి ఘనంగా సన్మానించారు. ఆయన కొమరోలు వచ్చిన సందర్భంగా కామూరి సగృహానికి ఆయన రావడం జరిగింది. అనంతరం స్థానిక నాయకులతో నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల గురించి ఆరా తీశారు. ఆయనను కలిసిన వారిలో ఎంపీపీ కామూరు అమూల్య, వైసిపి నాయకులు రామ నారాయణ రెడ్డి, మోహన్‌రెడ్డి, ఏడి బాలాజీ నాయక్, మండల వ్యవసాయ శాఖ అధికారి రాజశ్రీ తదితరులు ఉన్నారు.

చెరువు కట్టపై రూ 5.లక్షల రూపాయలతో నూతనంగా ఏర్పాటుచేసిన లైట్లు

ప్రారంభించిన మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్

విశాలాంధ్ర - మార్కాపురం: మార్కాపురం టు ఒంగోలు ప్రధాన రహదారి అయిన చెరువు కట్టపై రూ 5 లక్షలతో ఏర్పాటుచేసిన లైట్లను ఆదివారం రాత్రి మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణానికి రాక పోకలు సాగించాలంటే చెరువు కట్టపై ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా రాత్రి వేళలో అ రహదారిపై రోడ్డు ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, వీటన్నిం టిని దృష్టిలో ఉంచుకుని ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేం దుకు ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి ఉన్నతాధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించారని ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర,మార్కెట్ చైర్మన్ గోలమారి శ్రీనివాస రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ సిహెచ్ అంజమ్మ శ్రీనివాస్, వైసిపి పట్టణ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు బుస్సెట్టి నాగేశ్వరరావు, చాటకొండ చంద్ర, దారివేముల హర్షిత బాబి, దొడ్డా భాగ్యమ్మ, ఎస్ కె షేక్షావలి, మున్సి పల్ డిఈ ఎస్ కె.సుభాని, ఏఇ పి.ఆదినారాయణ, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అమీరుల్లా ఖాన్, మయూరి కాసిం, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ భాస్కర్ రెడ్డి, వైసిపి నాయకులు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నాటు సార బెల్లం ఊటలు ధ్వంసం

విశాలాంధ్ర- పెద్దదోర్నాల: సెబ్ అధికారుల మరియు పెద్ద దోర్నాల ఎస్ఐ అంకమ్మరావు దోర్నాల పోలీసులు మరియు మార్కాపురం సబ్ అధికారులు సిబ్బంది కలిసి ఆదివారం దోర్నాల మండలంలోని నల్లమల అటవీ గిరిజన గిరిజన ప్రాంతాలలోని అటవీ ప్రాంతంలో సంయుక్త దాడులు నిర్వహిఒచి బెల్లం పూటను ధ్వంసం చేశారు.దోర్నాల మండలంలోని పెద్ద మంతనాల, పణుకుమడుగు, తిమ్మాపురం గ్రామాలలో ఉమ్మడి దాడులు. నిర్వహించారు. ఈ దాడిలో అటవీ ప్రాంతంలో నాటు సారా తయారీ కోసం నిల్వ ఉంచిన 1900 లీటర్ల బెల్లపు ఊట మరియు నాటు సారా బట్టీలను ధ్వంసం చేసిన ఇరువురు అధికారులు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిన్న, నేడు నాటు సారా బట్టీలపై రాష్ట్ర వ్యాప్తంగా దాడులు నిర్వహించినట్లు తెలిపారు.సెబ్ అధికారులతో పాటు ఈ దాడుల్లో పాల్గొన్న మార్కాపురం గ్రామీణ, పట్టణ, దోర్నాల ఎస్సైలు వెంకటేశ్వర నాయక్, కోటేశ్వరరావు, అంకమ్మ రావు మరియు వారి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ విద్యావేత్త గోపవరపు చెన్నారెడ్డికి ఘనంగా నివాళులు

విశాలాంధ్ర పీసీపల్లి : అరుణోదయ విద్యా సంస్థల అధినేత ప్రముఖ విద్యావేత్త గోపవరపు చెన్నారెడ్డి 24 వర్ధంతి సందర్భంగా పీసీపల్లి మండల కేంద్రంలో చెన్నారెడ్డి విగ్రహానికి పీసీపల్లి వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు బోర్రారెడ్డి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొర్రారెడ్డి మాట్లాడుతూ వెనుకబడిన కనిగిరి ప్రాంతంలో అరుణోదయ విద్యా సంస్థను స్థాపించి విద్యార్థులకు అత్యున్నతమైన విద్యను అందించిన మోహనత వ్యక్తి చెన్నారెడ్డి అని కొనియాదారు అరునోదయ విద్యాసంస్థల్లో విద్యను అభ్యసించిన అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో నిలిచారని ఆయన అన్నారు అరుణోదయ చెన్నారెడ్డిగా పేరుగాంచిన చెన్నారెడ్డి భౌతికంగా ఆయన లేకపోయినా ఆయన ఆశయాలను ఆయన కుమారులు అరుణోదయ విద్యా సంస్థ ద్వారా ఎంతోమందికి సేవలందిస్తున్నారని బోర్ర రెడ్డి రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో పీసీపల్లి మాజీ సర్పంచ్ ఎరుకులమ్మ కృష్ణారెడ్డి సుబ్బారెడ్డి సత్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత జీవితాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం

– బీజేవైయం జిల్లా అధ్యక్షుడు పువ్వాడి దామోదర్

విశాలాంధ్ర-ఒంగోలు : నిరుద్యోగ యువత జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెడు గుడు ఆడుకుంటుదని బీజేవైయం జిల్లా అధ్యక్షుడు పువ్వాడి దామోదర్ ధ్వజమెత్తారు. స్థానిక బిజెపి జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దామోదర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తాం అని చేపి నమ్మించి జగన్‌రెడ్డి మోసం చేశారన్నారు.రాష్ట్ర యువత జీవితాలతో ఐదేళ్లపాటు జగన్ ఆటలాడుకున్నారన్నారు. అధికారంలోకి రాక ముందు ఉద్యోగాల విప్లవం అని ముఖ్యమంత్రి ప్రగల్భాలు పలికి నిరుద్యోగ నిలువుగా ముంచేశాడన్నారు. జనవరి ఒకటవ తేదీ ఈ రాష్ట్ర ప్రభుత్వం జాబు క్యాలెండర్ విడుదల చేయకపోతే ఆంధ్రప్రదేశ్ యువ మోర్చా అధ్యక్షులు మిట్ట వంశీకృష్ణ గారి సూచనల మేరకు నిరుద్యోగులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాయక్ ,యువమోర్చా జిల్లా ఇంచార్జి ఆంజనేయులు గారు, శివాజీ, యువమోర్చా నాయకులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

సింగరాయకొండలో న్యూ ఇయర్ వేడుకలు



విశాలాంధ్ర-సింగరాయకొండ: స్థానిక సింగరాయ కొండలోని మదర్ లాండ్ సొసైటీలో ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్ట్ మేనే జర్ జి.శుభకిరణ్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం మీ జీవితాల లో వెలుగులు నింపాలని, కోవిడ్ మొదటి వేవ్ ని, రెండో వేవ్‌ని, ఒమిక్రన్‌ని ఎదురు కున్నాము అలాగే ఇప్పుడు జెన్.1 ని సమర్థవంతంగా ప్రజలు ఎదు ర్కొంటూఎదుర్కొనే శక్తిని ఆ భగవంతుడు అందరికి ఇవ్వాలని పేర్కొన్నారు ప్రతి ఒక్కరూ కోవిడ్ జాగ్రత్తలు పాటిస్తూ నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. శ్రీధర్, ఆషాసంధ్య, నాగమణి, వెంకట్రావు, హైమావతి, రామ కోటయ్య, సుభాషిణి, సునీతలు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడు సభను జయప్రదం చేయండి

టీడీపీ నాయకులకు తెలియజేస్తున్న సానికొమ్ము తిరుపతిరెడ్డి

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు మాజీ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల శంఖారావ సభకు ప్రకాశంజిల్లా లోని ఉన్న కనిగిరి పట్టణానికి 5వ తారీఖున సాయంత్రం 5 గంటలకు బహిరంగ సభకు హాజరువుతున్నారు కాబట్టి మండల పరిధిలోని ఉన్న చుట్టుపక్కల గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ కలసి చంద్రబాబు నాయుడు సభ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి సభను జయప్రదం చేయవలసిందిగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య,దేవి రెడ్డి రాజా రామిరెడ్డి మరియు తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులందరూ కలసి పాల్గొనడం జరిగింది.

నిజాయితీ, నిబద్ధత గల వ్యక్తి పోస్టల్ సుభాని

పదవి విరమణ సభలో ఎమ్మెల్యే అన్నాతో పాటు పలువురు వక్తలు వెల్లడి



విశాలాంధ్ర - మార్కాపురం: వృత్తి పట్ల అంకితభావం, నిజాయితీతో కష్టపడి పనిచేస్తే మనస్తత్వం ఉన్న వ్యక్తి కాబట్టే దాదాపుగా నాలుగు దశాబ్దాలకు పైగా పోస్టల్ శాఖలో పోస్ట్ మాస్టర్‌గా సయ్యద్ సుభాని సమర్థవంతంగా బాధ్యతలను నిర్వర్తించి ప్రజల ఆదరాభిమా నాలు చూరగొన్నారని గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు అయన సేవలను కొనియాడారు. స్థానిక హెడ్ పోస్ట్ ఆఫీస్ లో పోస్ట్ మాస్టర్ గా పనిచేసిన సయ్యద్ సుభాని పదవి విరమణ సభ కార్యక్రమం ఆదివారం పట్టణంలో పోస్టల్ రిక్రియేషన్ క్లబ్ అధ్వర్యంలో ఏఐపిఇయు రాష్ట్ర సహాయ కార్యదర్శి నూనె రమణా రెడ్డి అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అన్నా మాట్లాడుతూ సుభాని తనకు బాల్య మిత్రులని, మొదటినుంచి సేవా దృక్పథంతో పని చేసే వారిని, అందువల్లనే నాలుగు దశాబ్దాల పాటు ఇదే ప్రాంతంలో ప్రజలతో మమేకమై పనిచేశారని ఎమ్మెల్యే అన్నా అన్నారు. బీసీ బ్రిలియంట్ కమ్యూనిటీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి ఎల్ పి యాదవ్ మాట్లాడుతూ పదవి విరమణ అనంతరం సుభాని రాబోవు రోజుల్లో ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి మున్సిపల్ వైస్ చైర్మన్ కావాలని ఆశిస్తున్నట్లు అన్నారు. జిల్లా టిడిపి అధికార ప్రతినిధి శాసనాల వీరబ్రహ్మం మాట్లాడుతూ సుభాని తనకు బాల్య మిత్రులని, చిన్నప్పటినుండే విద్యతోపాటు క్రీడల్లో కూడా ముందుండేవారిని అన్నారు.ఆయన వృత్తి పట్ల చిత్తశుద్ధి క్రమశిక్షణ ఉండబట్టే ఈ స్థాయిలో ప్రజలు ఆదరిస్తున్నారని అన్నారు.ఏఐపిఈయు సర్కిల్ సెక్రెటరీ బి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తోటి ఉద్యోగులతో ఎంతో హుందాగా నడుచుకుంటూ అందరితో ఆప్యాయతో ఉండే వ్యక్తి సుభాని అని అన్నారు. పోస్టల్ శాఖ రిటైర్డ్ ఏడి పి. సిద్దయ్య మాట్లాడుతూ సుభాని ఉద్యోగ నిర్వహణలో సమర్థవంతంగా పనిచేస్తూనే మరోవైపు తోటి ఉద్యోగుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలను కొనసాగించారని అన్నారు. సన్మాన గ్రహీత, పోస్ట్ మాస్టర్ సయ్యద్ సుభాని మాట్లాడుతూ 41 సంవత్సరాల ఉద్యోగ కాలంలో తన ఎదుగుదలకు తోటి ఉద్యోగులు అందించిన సహకారం మరుగు లేనిదని, అలాగే ప్రజలు చూపించిన అభిమానం ఎన్నటికీ మర్చిపోనని అన్నారు.తన ఉన్నత స్థితికి కారణమైన పోస్టల్ శాఖ ను జీవితాంతం రుణపడి ఉంటారని ఆయన ఉద్వేగంతో అన్నారు.పదవి విరమణ చేసిన సందర్భంగా సన్మాన గ్రహీత సయ్యద్ సుభానికి పోస్టల్ ఉద్యోగులతో పాటు పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ డివిజన్ విద్యాశాఖ అధికారి సిపిహెచ్. వెంకట రెడ్డి, నియోజక వర్గ బిసి సంఘం అధ్యక్షులు ఇ.రంగస్వామి గౌడ్,ఎస్ఎస్ ఓస్ యమ్ హెచ్ శర్మ, ఎస్ పి వో కె.శ్రీనివాసులు, విశ్రాంత ఎస్ పిహెస్ పీవీఎల్ఎన్బి ప్రసాద్, రాష్ట్ర ఏఐపిఇయు మాజీ సి ఎస్. డిఏఎస్ వి ప్రసాద్, ఎన్జీవో యూనిట్ సెక్రటరీ వడ్లమాని శ్రీనివాస్, ఎపియుడబ్ల్యూజే కౌన్సిల్ సభ్యులు యన్ వి రమణ, మున్సిపల్ కౌన్సిలర్ ఎం. సిరాజ్ భేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పెన్షనర్స్ దినోత్సవం

విశాలాంధ్ర-సింగరాయకొండ : స్థానిక సింగరాయకొండ మండలం, మూలగుంట పాడు పంచాయతీ పరిధిలో ఉన్న అభ్యుదయ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ ట్రస్ట్ కార్యాలయము నందు ఘనంగా పెన్షనర్స్ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భముగా అభ్యుదయ విశ్రాంతి ఉద్యోగుల సంక్షేమ ట్రస్ట్ విశ్రాంత ఉద్యోగు లైన మందలపు సింగయ్య షేక్ రహమన్‌లను సన్మానించారు.ట్రస్ట్ కార్యదర్శి జెట్టి సూర్య చంద్రశేఖర్ రెడ్డి మాట్లా డుతూ ప్రతి సంవత్సరం పెన్షనర్స్ దినోత్సవం రోజున రిటైర్డ్ అయిన సీనియర్లని సన్మానించుకోవడం ఆనవాయితీగా వస్తుందని దీనిలో భాగంగా ఈ సంవత్సరం ఈ ఇరువురిని సన్మానించామని తెలియజేశారు. కార్యక్రమములో ట్రస్ట్ అధ్యక్షులు ఎస్. ఇశ్వరయ్య, కోశాధికారి మరియు ట్రస్ట్ సభ్యులు ఎస్.కె. మల్లంగి,రామిరెడ్డి,,ఎల్.వి.రాజు,ఎం. బాబూరావు, వి.వి. కృష్ణారెడ్డి, ఆర్.వెంకటేశ్వర్లు, బండి కోటేశ్వరరావు, శ్రీమతి.వి.కమలాదేవి, ఎస్.పిచ్చిమ్మ పాల్గొన్నారు.

తెలుగు మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి : ఈనెల 5,6,7తేదీలలో రాజమండ్రిలో తలపె ట్టిన అంతర్జాతీయ తెలుగు మహాసభలను జయప్రదం చేయాలని విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి పిలుపునిచ్చారు. ఆదివారం అద్దంకిలో తెలుగు మహాసభలు -2024కు సంబంధించిన కరపత్రాలను సాహితీ మిత్రమండలి సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రమేవజయతే అనే నినాదంతో తెలుగుభాషా వైభ వాన్ని విశ్వవ్యాప్తం చేసే దిశగా మహాసభలు డా.,కేశిరాజు శ్రీనివాస్, తెలుగుభాషాభిమాని చైతన్యరాజు నిర్వహణలో జనవరి 5,6,7తేదీలలో రాజమహేంద్రవరంలో శ్రీరాజరాజ నరేంద్రుని పట్టాభిషేక సహస్రాబ్ది నీరాజనంగా తెలుగు మహాసభలు జరుగుతున్నాయన్నారు. తెలుగు భాషలోని 25 ప్రక్రియలపై సదస్సులు, గ్రంథావిష్కరణలు, కళా ప్రదర్శనలు కన్నుల పండుగగా జరుగుతాయన్నారు. కార్యక్రమంలో లక్కరాజు చంద్రశేఖర్, పోలిరెడ్డి, చప్పిడి వీరయ్య, కుందా సుబ్బారావు, విశ్వమోహన్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యాలయంలో భారీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-అద్దంకి ; నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని సింగరకొండ రోడ్డులో వైసీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త నూతనంగా ఏర్పాటు చేస్తున్న వైసీపీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. వేడుకలకు హాజరయ్యే వైసీపీ నాయకులు, కార్యకర్తలకు,అభిమానులకు పెద్ద ఎత్తున అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నారు. నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి పానెం హనిమిరెడ్డి సోమవారం పార్టీ నూతన కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటారని కార్యాలయ నిర్వాహకులు తెలిపారు.

జనసేన బలోపేతానికి కృషి చేయాలి

విశాలాంధ్ర-అద్దంకి ; నియోజకవర్గంలో జనసేన బలోపేతానికి కృషి చేయాలని జనసేన పార్టీ అద్దంకి నియోజకవర్గ ఇన్‌చార్జి ఈదర హరిబాబు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఆదివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుల కమిటీ సమావేశం ఈదర హరిబాబు అధ్యక్షతన జరిగింది.పార్టీ బలోపేతంపై జనసైనికులకు ఈదర హరిబాబు పలు సూచనలు చేశారు. ఈసందర్భముగా నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు సాధు వెంకటేష్,జనసైనికులు గాదె రామాంజనేయులు,బత్తుల చందు,జిల్లా కార్యదర్శి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-అద్దంకి; నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆదివారం పత్రికా ప్రకటన ద్వారా 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు రానున్న రోజుల్లో అంతా మంచే జరగాలని, ఈనూతన సంవత్సరం రాష్ట్ర ప్రజలకు నూతనోత్సాహం, నూతన ఆలోచనలతో జనకంఠక పాలనకు స్వస్తి పలికేందుకు మహిళలు, యువత నడుం బిగించి ముందుకు కదం తొక్కాలని అన్నారు. 2024లో ప్రజలంతా సుఖసంతోషాలతో , ఆయురారోగ్యా లతో అందరూ సంతోషంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

నూతన భవనం ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని దేవాంగపురి పంచాయతీ పరిధిలోని అయోధ్య నగర్‌లో శుభోదయం చేనేత పారిశ్రామికుల సహ కార ఉత్పత్తి విక్రయ సంఘం నూతన భవనం ప్రారంభోత్సవ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి హాజరయ్యారు. చేనేత పరిశ్రమలో కార్మికులు పరస్పర సహకారంతో ఉత్పత్తి చేసే వస్త్రాలను సరసమైన ధరలకు విక్రయించి పురోగతిని సాధిం చాలని ఆకాంక్షించారు.ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలను ధరించాలన్నారు. మునిసిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు,చేనేత జౌళీ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఉదయ్ కుమార్, మాచర్ల మోహన్ రావు, మేడా వెంకట్రావు, బందారుపల్లి హేమంత్ కుమార్, దేవన వీరనాగేశ్వరరావు, సజ్జ శ్రీనివాసరావు, కొలుకుల కుమార్,భూసం పుణ్యవతి, బాలసుబ్ర మణ్యం,తిరువీధుల సరస్వతి, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

విశాలాంధ్ర - వేమూరు : మండలం లోని జంపని గ్రామానికి చెందిన తెలుగు దేశంపార్టీ సానుభూతిపరురాలు మన్నె శ్రీలీల అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం మాజీ మంత్రి టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్ బాబు పరామర్శించారు. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సరానికి స్వాగతం

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్‌ఎంపాడు మండల జడ్పీటీసీ మరియు దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దద్దాల నారాయణ ఆదివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో, సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. అలానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో కనిగిరి నియోజకవర్గంలో మరియు మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు. అలానే ప్రజా సంక్షేమమే పరమావధిగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ అన్నారు.

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్‌ఎంపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి ఆదివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ సావిత్రి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో,సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.అలానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో కనిగిరి నియోజకవర్గంలో కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు. అలానే ప్రజా సంక్షేమమే పరమావధిగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు: కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్‌ఎంపాడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆదివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో,సుఖంగా, సంతోషంగా ఉండాలని టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: పెద్దదోర్నాల మండల ప్రజలకు దోర్నాల మండల ఎంపీపీ గుమ్మ పద్మజా యల్లేష్ ఆదివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ గుమ్మ పద్మజా మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో పెద్దదోర్నాల ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో, సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.అలానే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనలో, నియోజకవర్గంమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు. అలాగే ప్రజల,ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ గుమ్మ పద్మజా తెలిపారు.

విశాలాంధ్ర- హనుమంతునిపాడు: కనిగిరి నియోజకవర్గ ప్రజలకు మరియు హనుమంతునిపాడు మండల ప్రజలకు హెచ్‌ఎంపాడు టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి ఆదివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో కనిగిరి నియోజకవర్గ ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో,సుఖంగా, సంతోషంగా ఉండాలని టీడీపీ మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు.

విశాలాంధ్ర-పెద్దదోర్నాల: పెద్దదోర్నాల మండల ప్రజలకు దోర్నాల మండల ఎంపీపీ గుమ్మ పద్మజా యల్లేష్ ఆదివారం ముందస్తు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీపీ గుమ్మ పద్మజా మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో పెద్దదోర్నాల ప్రజలు మరియు మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో,సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో, నియోజకవర్గంమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు. ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని ఎంపీపీ గుమ్మ పద్మజా తెలిపారు.

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని అన్ని వర్గాల ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకుం టూ 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆనందంగా గడపాలని వైస్ ఎంపీపీ వేముల పద్మ జానకి రామయ్య, వైస్ ఎంపీపీ బంకా రమణమ్మ నాగిరెడ్డి అన్నారు.2023 వ సంవత్సరంలో చోటు చేసుకున్న సంఘటన లు అన్ని మర్చిపోయి నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించాలని కోరారు. ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో పాడిపంటలతో సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని అన్నారు.

విశాలాంధ్ర-పామూరు: అష్టైశ్వర్యాలు, ఆయుష్ ఆరోగ్యాలు, సుఖశాంతులతో జీవించాలని కోరుకుంటూ 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మండల ప్రజలకు ఎంపీపీ గంగసాని లక్ష్మీ హూసేన్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరంలో చోటు చేసుకున్న సంఘటనలు అన్ని మర్చిపోయి నూతన సంవత్సరాన్ని ఆనం దంగా స్వాగతించాలని పాడిపంటలతో, సిరి సంప దలతో సంతోషంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర-పామూరు: నియోజకవర్గంలోని ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని దారపనేని తెలిపారు. 2023 కు స్వస్తి పలుకుతూ 2024 కి స్వాగతం పలుకుతూ ఆనందో త్సవాలతో ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు ఆనందంగా, ఆహ్లాదంగా గడపాలని నూతన సంవత్సరము, సోమవారము పండుగను తలపించే విధంగా ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆకాంక్షించారు.

విశాలాంధ్ర-పామూరు: మండల ప్రజలకు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు ను టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరి లు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పువ్వాడి, బొల్లా తెలిపారు. 2023 కు స్వస్తి పలుకుతూ 2024 కి స్వాగతం పలుకుతూ ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు.

విశాలాంధ్ర -పీసీపల్లి : కనిగిరి నియోజకవర్గం పీసిపల్లి మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ నాయకులు పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని సరికొత్త విజయాలను ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు గత తప్పులను సరిదిద్దుకోవడానికి నూతన లక్ష్యాన్ని సాధించడానికి కొత్త సంవత్సరంతో మరో అవకాశం వచ్చిందన్నారు కొత్త ఏడాదిలో ప్రజలందరూ ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు అవధుల్లేని సంతోషంతో ప్రజల జీవితాల్లో గుర్తుండిపోవాలన్నారు గతేడాదిలో జరిగిన మంచి కన్నా మరింత మేలు కలగాలని జనార్దన్ రావు ఆకాంక్షించారు. పాత చేదును మరచి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి విజయం వైపు అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు.

విశాలాంధ్ర-పామూరు: అష్టైశ్వర్యాలు, ఆయుష్ ఆరోగ్యాలు, సుఖశాంతులతో ప్రతి కుటుంబం జీవించాలని కోరుకుంటూ 2024 సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మండల ప్రజలకు మండల యువజన అధ్యక్షులు, పామూరు పట్టణ ఉపసర్పంచ్ యాదాల వెంకట సాయి కిరణ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత సంవత్సరంలో చోటు చేసుకున్న సంఘటన లు అన్ని మర్చిపోయి నూతన సంవత్సరాన్ని ఆనందంగా స్వాగతించాలని కోరారు. పాడిపంటలతో, సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు యాదాల వెంకట సాయి కిరణ్ తెలిపారు.

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండల ప్రజలకు తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కిచ్చాల శ్రీనివాసరెడ్డి ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లువిరియాలని కోరారు. నూతన సంవత్సరంలో ప్రజలం దరూ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించడంతో పాటు రాష్ట్రఅభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించాలన్నారు. కనిగిరి ప్రజలం దరూ ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో విరజిల్లాలని ఆకాంక్షించారు.

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ రామనబోయిన ప్రశాంతి శ్రీనివాసులు ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో, సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. అలానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో కనిగిరి ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ సారధ్యంలో మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు. అలానే ప్రజా సంక్షేమమే పరమావధిగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే సార్వత్ ఎన్నికల్లో ప్రజలందరూ వైసీపీకే పట్టం కట్టాలన్నారు.

విశాలాంధ్ర-పామూరు: మండల ప్రజలకు సింగిల్ విండో చైర్మన్ పువ్వాడ వెంకట సుజాత, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబులు 2024 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ నూతన సంవత్సరంలో మండల ప్రజలందరూ సుఖ సంతోషాలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారో గ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పువ్వాడ వెంకట సుజాత రాంబాబులు తెలిపారు. 2023 కు స్వస్తి పలుకుతూ 2024 కి స్వాగతం పలుకుతూ ఆనందోత్సవాలతో ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు ఆనందంగా, ఆహ్లాదంగా గడపాలని ఆకాంక్షించారు.

విశాలాంధ్ర- వెలిగండ్ల: వెలిగండ్ల మండల ప్రజలకు ప్రకాశం జిల్లా జడ్పీటీసి సంఘం అధ్యక్షులు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపత రెడ్డి ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరి సంపదలతో, సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు.అలానే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు. అలానే ప్రజా సంక్షేమమే పరమావధిగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి పట్టం కట్టాలని కోరారు.

విశాలాంధ్ర- వెలిగండ్ల: వెలిగండ్ల మండల ప్రజలకు నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు శ్యామల కాశిరెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, ప్రకాశం జిల్లా అధికార ప్రతినిధి గౌదకట్ల హరికృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, జిల్లా ఎస్సీ సెల్ ప్రతినిధి యద్దనపూడి సాల్మన్ రాజ్, కొండు భాస్కర్ రెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షులు మీనిగా కాశయ్య, వెన్న రమణారెడ్డి, బోబ్బ భూపాల్, ఆదివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సిరి సంపదలతో,సుఖంగా, సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు, రాబోయే ఎన్నికల్లో ప్రజలు టిడిపికి పట్టం కట్టాలని కోరారు.

విశాలాంధ్ర - పొన్నలూరు : మండల ప్రజలకు వైయస్సార్సీపి పార్టీ నాయకులు మండల కన్వీనర్ బాలకోటిరెడ్డిప్రజలకు జేసీఎస్ కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి అగ్రహారం గ్రామ సర్పంచ్ షేక్ చిన్న మస్తాన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని సరికొత్త విజయాలను ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు గత తప్పులను సరిదిద్దుకోవడానికి నూతన లక్ష్యాన్ని సాధించడానికి కొత్త సంవత్సరంతో మరో అవకాశం వచ్చిందన్నారు కొత్త ఏడాదిలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అన్నారు అవధుల్లేని సంతోషంతో ప్రజల జీవితాల్లో గుర్తుండిపోవాలన్నారు గతేడాదిలో జరిగిన మంచి కన్నా మరింత మేలు కలగాలని ఆకాంక్షించారు. పాత చేదును మరచి కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి విజయం వైపు అడుగులు వేద్దామని పిలుపునిచ్చారు.

ఎయిడెడ్ సమస్యలపై ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రత్యేక దృష్టి సాధించాలి

- టీచర్స్ గిల్డ్ డిమాండ్

విశాలాంధ్ర-ఒంగోలు : ఎయిడెడ్ సమస్యలపై ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రత్యేక దృష్టి సారించాలని ఎపిటిజి నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 2022 మార్చి నెలలో 123 మంది 2023 ఫిబ్రవరి నెలలో 15 మంది ఆగస్టులో 30 మంది ఎయిడెడ్ ఉపాధ్యాయులు ప్రభుత్వంలో విలీనమైనారు. వీరితోపాటు 9 ఎయిడెడ్ పాఠశాలలను పూర్తి ఆస్తుల తో సహా ప్రభుత్వానికి స్వాధీనం చేసినారు వీరికి జీవో నెంబర్ 50 ప్రకారం పిఎఫ్ అకౌంట్ ఓపెన్ చేయుటకు డీఈఓ ప్రొసీడింగ్ ఇవ్వాలని, జీరో ఎన్రోల్ ఉన్న 20 ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులను శాశ్వతంగా ప్రభుత్వ పాఠశాలలకు సర్దుబాటు చేయాలని, కంభం శ్రీ సత్యనారాయణ శ్రీనివాస ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే ఓ సూర్యనారాయణ అనే టీచర్కు హైకోర్టు నుంచి ఉత్తర్వులు వచ్చిన ఇంతవరకు అమలు చేయలేదని, ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా ఎయిడెడ్ పాఠశాలలో చదివే విద్యార్థులకు కూడా అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు. సమస్యలను ప్రిన్సిపల్ సెక్రెటరీ సత్వరమే పరిష్కరించి ఎయిడెడ్ విద్యార్థులకు ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ టీచర్స్ గిల్డ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కే వెంకట్రావు, సిహెచ్ ప్రభాకర్ రెడ్డి కోరారు.

బటన్ల నొక్కుడుతోనే వైసీపీ ఇంటికి

- మాట్లాడ్చింది ఎమ్మెల్యే సీట్లను కాదు జగన్ ను
- టీడీపీ జనసేన పొత్తంటే వైసీపీకి భయమెందుకు
- 2024 ఎన్నికలలో వైసీపీకి 17 సీట్లు కూడా రావు
- టీడ్కో ఇళ్ల అవినీతిపై ఈడి దర్యాప్తు జరిపించాలి
- అవినీతికి సమాధానం చెప్పలేక మంత్రి జోగి రమేష్ అవాకుడు చవాకులు
- జనసేన జిల్లా అధ్యక్షులు రియాజ్ ధ్వజం

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజలు బటన్ నొక్కి వైసిపి ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తారని, రానున్న ఎన్నికలలో వైసీపీకి కేవలం 17సీట్లు మాత్రమే వస్తాయని, రాష్ట్రాన్ని దోచుకోవడం తప్ప వైసిపి చేసిన అభివృద్ధి ఏమీ లేదని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ధ్వజమెత్తారు. ఒంగోలులోని జనసేన పార్టీ జిల్లా కార్యాల యంలో ఆదివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ టిడ్కో గృహాల నిర్మాణంలో 35 వేల కోట్లు అవినీతి జరిగిందని, దీనిపై ఇది విచారణ జరిపించాలని పవన్ కళ్యాణ్ ప్రధానికి లేఖ రాస్తే వైసిపి పార్టీకి ఉలికెందుకోనని ప్రశ్నించారు. దీనికి సమాధానం చెప్పలేని మంత్రి జోగి రమేష్ పవన్ కళ్యాణ్ కు రాష్ట్రంలో ఓటు ఉందా, ఆధార్ కార్డు ఉందా, ఇల్లు ఉందా అంటూ పొంతన లేని ప్రశ్నలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు జోగి రమేష్ కు మంత్రి అయ్యే అర్హత ఉందా అని ప్రశ్నించారు. ఓటు హక్కు లేకుండానే ఒక పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఉంటారా అని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్మెంట్ కేసులో పవన్ కు వాటా ఉందని కొత్త నాటకానికి తెర తీశారు అన్నారు. పవన్ కళ్యాణ్ కు మూడు పెళ్లిళ్లు అయ్యాయని, వాడుకోవటం వదిలేయటం అంటూ ముఖ్య మంత్రి స్థాయి వ్యక్తి విమర్శించడం దుర్మార్గమన్నారు. పవన్ చట్ట ప్రకారమే పెళ్లిళ్ల చేసుకున్నారని, విడాకులు తీసుకున్నారన్నారు. జగన్ తన చెల్లికి రెండు పెళ్లిళ్ల దగ్గరుండి చేయించలేదా అని ప్రశ్నిం చారు. జగన్ భార్య గురించి, ఆయన పిల్లల గురించి మేము ప్రచారం చేయగలమని, అయితే మాకు సంస్కారం అడ్డు వస్తుందని రియాజ్ అన్నారు. ఇప్పటికైనా జగన్ అండ్ కో పవన్ కళ్యాణ్ పై విమర్శలు మానుకోవాలని, లేని పక్షంలో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో 30 లక్షల మందికి ఇల్లు కట్టిస్తామని సాక్షి పేపర్లో యాడ్ వేసుకున్న ముఖ్యమంత్రి మాట తప్ప లేదా అని ప్రశ్నించారు. ఆడపిల్లలపై అత్యాచారాలు, హత్యలు, బడుగు బలహీన వర్గాలపై వేధింపులు తప్ప రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి కనిపించడం లేదని అన్నారు. తెలుగుదేశం పార్టీ, జనసేన కలిసి వస్తే వైసీపీకి అంత భయం ఎందుకని ప్రశ్నించారు. 80 మంది ఎమ్మెల్యే సీట్లను కాదు, మాట్లాడుతుంది ముఖ్యమంత్రి జగన్ అని ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయ్యారు అన్నారు. ఇక కొట్టించుకో వటం మీ వంతు అన్నారు. తెలంగాణలో రాళ్లతో తరిమి తరిమి కొట్టింది మీ నాయకుడిని కాదా అని ప్రశ్నించారు. పులివెందు లలో ఒక ముసలోడు రాళ్లతో తరిమికొట్టిన సంగతి మరిచారా అన్నారు. వైసీపీకి ఇక రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. ఒంగోలులో సీటు ఏ పార్టీకి వచ్చిన సమిష్టిగా కలిసి విజయా నికి పని చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు చనపతి రాంబాబు, చిట్టెం ప్రసాద్, ఆల అనిల్, రాయిని రమేష్, ముత్యాల కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

2024 న్యాయ పోరాట సంవత్సరంగా పాటించాలి

-ఎస్సీ ఎస్టీ బాధితుల కు దళిత నేత నీలం నాగేంద్ర రావు విజ్ఞప్తి

విశాలాంధ్ర-ఒంగోలు : 2024 వ సంవత్సరాన్ని అగ్రకుల ప్రభుత్వాలు మరియు అధికారుల పై న్యాయ పోరాటం సాగించాలని దళిత బహుజనులు ఈ సంవత్సరాన్ని న్యాయ పోరాట సంవత్సరం గా పాటించాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర రావు విజ్ఞప్తి చేశారు.ఆదివారం తన కార్యాలయం లో జరిగిన సమావేశం లో నీలం నాగేంద్ర రావు మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా కలిపించిన హక్కులను దళితులు పోరాడి సాధించుకున్న ఎస్సీ ఎస్టీ చట్టాలకు మోడీ జగన్ ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఎస్సీ ఎస్టీ లకు రావలసిన లి%చీూజఖీణఎలి , లిచీూఖఖీణజ%లి లాంటి పథకాలకు రావాల్సిన కోట్లాది రూపాయలు ఎస్సీ ఎస్టీ నిరుద్యోగులు కు రాకుండా మోడీ జగన్ ప్రభుత్వాలు మిలాఖాత్ అయ్యారన్నారు.అలాగే ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్ట్ లు కూడా మోడీ జగన్ ప్రభుత్వాలు భర్తీ చెయ్యకుండా దళిత నిరుద్యోగులను ధగ చేస్తున్నారన్నారు.నెహ్రూ కాలం నాటి ప్రభుత్వ పరిశ్రమలను కూడా ప్రైవేట్ పరం చేస్తూ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లకు గండి కొడుతున్నారన్నారు. మోడీ అడుగు జాడల్లో జగన్ ప్రభుత్వం కూడా ఉద్యోగుల ప్రమోషన్ల రిజర్వేషన్ లను తీసివేయ్యడానికి సర్క్యులర్ ఇచ్చిందన్నారు.అలాగే కారంచేడు చుండూరు దళిత ఉద్యమ స్ఫూర్తి తో సాధించుకున్న ఎస్సీ ఎస్టీ చట్టానికి 41సిఆర్పిసి పేరుతో తూట్లు పొడిచి ఎస్సీ ఎస్టీ కేసుల్లో ముద్దాయిలకు స్టేషన్ బెయిల్ పేరిట ఇంటికి వెళ్లి పోలీస్ లు నోటీసులు ఇచ్చి వస్తున్నారన్నారు. రాష్ట్ర హై కోర్టు కానీ సుప్రీం కోర్టు కానీ ఎస్సీ ఎస్టీ కేసుల్లో సిఆర్పిసి లి438లి ప్రకారం యాంటీస్ప్యాటరీ బెయిల్ కూడా ఇవ్వడానికి లేదని ఎస్సీ ఎస్టీ చట్టం స్పష్టంగా చెప్తుందన్నారు.జిల్లా కలెక్టర్లు ఎస్సీ ఎస్టీ 95 రూల్స్ ను అమలు చెయ్యకుండా హత్య,, హత్యాచార కేసుల్లో ఉద్యోగాలు ఇవ్వకుండా బాధితులకు ఇవ్వవలిసిన భూములు ఇవ్వకుండా కోర్రిలమీదకొర్రిలతో ఎస్సీ ఎస్టీ బాధితులను వేదిస్తున్నారన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కూడ పలుక్కొని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ బాధితులకు రావలిసిన ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ ఇవ్వటం లేదన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ జీవో ప్రకారం మరియు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్ 1235 ప్రకారం కూడా ప్రకాశం జిల్లాలోనే 470 పైగా గ్రామాల్లో ఎస్సీ ఎస్టీ లకు స్మశాన భూములు లేవన్నారు. అంజయ్య, తానికొండ ఆనంద్, కాకుమాను రవి, దార కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.